TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 24 16- 4 - 2024 మంగళవారం పేజీలు : 6 వెల.4/-



ఆగస్టు 15లోగా

# రుణమాఫీ!

- వచ్చే పంట నుంచి రూ.500 బోనస్
- బిడ్డ కోసం బీజేపీకి భారత రాష్ట్ర సమితి తాకట్టు
- ఐదు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుపునకు
- ప్రధాని మోదీ నుంచి సుపారీ తీసుకున్న కేసీఆర్
- మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, జహీరాబాద్,
- భువనగిరిల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్ర
- 14 స్థానాల్లో గెలిస్తే ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి
- ఎస్సీ వర్గీకరణ పోరులో మంద కృష్ణకు మద్దతు తెలిపాం
- మేం వచ్చాక వర్గీకరణపై సుప్రీంలో కేసు వాదిస్తున్నాం
- మాదిగల ఏబీసీడీ వర్గీకరణ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంది
- రాష్ట్రాన్ని చక్కదిద్దేందుకు 18 గంటలు పని చేస్తున్నాం
- నారాయణపేట జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15**

ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రంలోని 68 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేకపోయామని, ఆగస్టు 15వ తేదీలోపు వారందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే పంట నుంచి రూ.500 బోనస్ ఇచ్చి పండిన చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎసపై నిప్పులు చెరిగారు. "తన బిడ్డ బెయిల్ కోసం మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎసను బీజేపీకి తాకట్టు పెట్టారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం మోదీతో చీకటి ఒప్పందం చేసుకొని సుపారీ తీసుకున్నారు. మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, భువనగిరి లోక్‌సభ


మిగతా 2లో

# గ్యారెంటీలతో బురిడీ

- నాలుగు నెలల్లోనే తెలంగాణ ఆగమాగం
- ప్రజలు 'వద్దురో కాంగ్రెస్' అంటుండ్రు
- ఆ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టాలి: హరీశ్
- కాంగ్రెస్ కండ్లు తెరిపించటానికే జలదీక్ష
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ సర్కారు గారడీ
- నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీ



వివరాలు 2లో



# పెట్రో ధరలకు రెక్కలు?

- అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల ప్రకంపనలు
- బ్యారెల్ ధర 100 డాలర్లకు వెళ్తుందన్న అంచనాలు
- భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బేనంటున్న మెజారిటీ నిపుణులు

వివరాలు 2లో



# అబద్ధాలు.. మోసాలు.. గులకరాయితో డ్రామాలు జగన్‌రెడ్డీ.. ఎన్నాళ్లీ నాటకాలు?

- వీటిని జనం నమ్మే పరిస్థితి లేదు
- ఎప్పుడు ఇంటికి పంపుదామా అని ఎదురుచూస్తున్నారు
- సీఎం రోడ్‌షోలో కరెంటు పోవడమేంటి?
- నేనొచ్చి తీసేశానా.. నా గవర్నమెంటు ఉందా?
- రాయి తగిలాక బస్సులోకి వెళ్లకుండా
- బస్సు మీదే డ్రామాలేంటి?
- గత ఎన్నికల్లోనూ కోడికత్తి డ్రామా
- దగాకోరు వ్యవహారాలను జనం నమ్మరు
- ఉద్యోగులకు అన్ని బకాయిలూ ఇచ్చేస్తా
- రాగానే 25 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ
- నా తొలి సంతకం డీఎస్సీపైనే
- అభివృద్ధికి మద్దతివ్వండి.. బాబు పిలుపు

వివరాలు 2లో

# ఆగస్టు 15లోగా రుణమాఫీ!

మొదటిపేజీ తరువాయి

నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు. అందుకే.. ఆయా నియోజకవర్గాల పరిధిలో మాజీ ఎమ్మెల్యేలు ఎవరూ గ్రామాలకు వెళ్లి బీఆర్ఎసకు ఓటు వేయాలని కూడా అడగడం లేదు" అని వివరించారు. బీఆర్ఎసను బీజేపీకి తాకట్టు పెట్టడం ద్వారా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర ఉంచారని మండిపడ్డారు. బిడ్డ లగ్గం ఉన్నా కూడా వదలకుండా తనను, ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను జైల్లో పెట్టినప్పుడు కేసీఆర్‌కు బాధ కలగలేదని, కానీ, తన బిడ్డను జైల్లో పెట్టగానే తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసీఆర్ తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా గద్వాల వంటి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి బీజేపీ సహకరించిందని, ఇప్పుడు బీజేపీ గెలవడానికి బీఆర్ఎస్ సహకరిస్తోందని ఆరోపించారు. "సామాజిక న్యాయం కాంగ్రెసతోనే సాధ్యం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా సామాజికవర్గ కూర్పు ఆధారంగా టికెట్లు ఇచ్చాం. బీసీ బిడ్డ నీలం మధుకు కాంగ్రెస్ మెదక్ టికెట్ ఇస్తే.. కేసీఆర్ వెంకట్రామి రెడ్డికి ఇచ్చారు. ఇదే ఆ పార్టీ విధానం. 119 నియోజక వర్గాల్లో 10 శాతం ఉన్న ముదిరాజ్ బిడ్డలను బీఆర్ఎస్ పట్టించుకోలేదు. మేం టికెట్ ఇచ్చి మరీ మక్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరిని గెలిపించుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 14 పార్లమెంట్ స్థానాల్లో గెలిస్తే ముదిరాజ్ బిడ్డను ఆగస్టు 15లోపు మంత్రిని చేస్తాను" అని హామీ ఇచ్చారు. బీసీ ఏలో ఉన్న ముదిరాజ్‌లను ప్రత్యేక పరిస్థితుల్లో బీసీ డీలోకి మార్చారని, ఆ కేసు సుప్రీం కోర్టులో ఉందని, పదేళ్లుగా ఆ కేసులో కేసీఆర్ సర్కారు వాదనలు వినిపించలేదని తప్పుబట్టారు. "మాదిగల ఏబీసీడీ వర్గీకరణను పదేళ్లు కేసీఆర్ పట్టించుకోలేదు. మేం అధికారం చేపట్టిన తర్వాత మంత్రి రాజనర్సింహతోపాటు ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పంపించి సుప్రీంలో కేసు వాదిస్తున్నాం. వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణకు పలుమార్లు మద్దతు తెలిపాం. అసెంబ్లీలో గళం విప్పి మార్షల్స్‌తో గెంటేయించుకున్నాం" అని గుర్తు చేశారు. దళిత నాయకులు సిరిసిల్ల రాజయ్య, సంపత్‌కుమార్, పాల్వాయి రజిని, ప్రీతంకుమార్‌కు పదవులు ఇచ్చామని, సర్వే సత్యనారాయణ కుమార్తె, దళిత ఐఏఎస్ సంగీతను తన పేషీలో నియమించుకున్నామని చెప్పారు. కురుమ బిడ్డకు సీటు ఇస్తే డీకే అరుణ అల్లుడి కోసం ఆమెను ఓడించారని, వారికి అన్యాయం జరిగిందని గుర్తించి అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చామని వివరించారు.

## నన్నెందుకు ఓడించాలి!?

అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ సహచర మంత్రులతో కలిసి సెలవు కూడా తీసుకోకుండా రోజుకు 18 గంటలపాటు పని చేస్తున్నామని, పదేళ్లలో చేసిన వందేళ్ల విధ్వంసాన్ని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. "మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చాం. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. పేదలకు 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు ఇస్తున్నాం. నియోజక వర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు మంజూరు చేశాం. 60 ఏళ్లుగా పోరాడుతున్న బీసీ గణనకు అనుకూలంగా అసెంబ్లీలో బిల్లు పాస్ చేశాం. 126 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఇందుకేనా రేవంత్ రెడ్డిని ఓడగొట్టాలని, ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తున్నారు!?" అని బీజేపీ, బీఆర్ఎసలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వంద రోజులుగా అధికారంలో ఉన్న తనను గద్దె దించాలని అంటున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లుగా ప్రధానిగా ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు కోరడం లేదని నిలదీశారు. "పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రిగా పని చేసే హక్కు నాకు లేదా!? దొరలే ఎప్పుడూ సీఎం కావాలా!? వారు కాకపోతే వారి కొడుకులే కావాలా!?" అని ప్రశ్నించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పాలమూరు ప్రజలకు అందకుండా ఎమ్మెల్సీ కోడ్‌తో బీజేపీ కుట్ర పన్నిందని విమర్శించారు. కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను పాలమూరులో కూడా అమలు చేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని, కాంగ్రెస్ కార్యకర్తలు ఏమాత్రం ఏమరపాటుగా ఉండొద్దని, కుట్రలు చేస్తున్న వారిని అడ్డుకొని, ప్రతి బూత్, గ్రామంలో మెజారిటీ తెచ్చేందుకు కష్టపడితే ఆ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి సంక్షేమ పథకాలను కార్యకర్తల చేతులమీదుగానే అందజేస్తామన్నారు. ఉమ్మడి పాలమూరులో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సభలో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, పర్ణికారెడ్డి, శంకర్, వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరికి మంత్రి పదవి!?

## సీఎం రేవంత్ వ్యాఖ్యలతో ఊహాగానాలు

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించనుందా!? కాంగ్రెస్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య ఆయన గురించేనా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కాంగ్రెస్ పార్టీ వర్గాలు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 స్థానాలు ఇస్తే ముదిరాజ్ బిడ్డకు ఆగస్టు 15లోపు మంత్రి పదవి ఇస్తానని సీఎం రేవంత్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాత్రమే. దీనికితోడు, మంత్రివర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఉంటుందని అంతా భావిస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో మంత్రివర్గ విస్తరణ చేయలేదు. రేవంత్ రెడ్డితోపాటు 11 మంది మంత్రులు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే మంత్రివర్గ విస్తరణలో వాకిటికి అవకాశం ఉంటుందంటూ ఊహాగానాలు చెలరేగుతున్నాయి.

# పెట్రో ధరలకు రెక్కలు?

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ఇతరత్రా ఇంధనాల ధరలు పెరగనున్నాయా?.. అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయిప్పుడు. దేశ ఇంధన అవసరాలు దాదాపు 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై భారీగానే ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఆందోళనలు గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తాయని కూడా వారు అంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా ఇంధన ధరలు పరుగులు పెట్టడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

ఇదీ సంగతి..

ఈ నెల 1న సిరియాలోని ఇరాన్ కాన్సులేట్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కూడా దీన్ని ధ్రువీకరించింది. నిర్దిష్ట లక్ష్యాలను గురిపెడుతూ ఈ దాడి జరిగిందని పేర్కొన్నది. దీంతో ఇజ్రాయెల్ సైనిక స్థావరాలే లక్ష్యంగా 300లకుపైగా డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి ఇజ్రాయెల్ స్పందించే తీరునుబట్టి గ్లోబల్ మార్కెట్లు నడుస్తాయని అంటున్నారు. ఇరాన్ దాడుల మధ్య నిరుడు అక్టోబర్ నుంచి ఎప్పుడూ లేనంతగా ముడి చమురు ధరలు శుక్రవారం పెరిగాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇరాన్‌పై ప్రతీకార దాడుల్లో తాము పాల్గొనబోమని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు స్పష్టం చేశారు. ఇది కూడా మార్కెట్‌ను ప్రభావితం చేయగలదన్న అభిప్రాయాలు ఇప్పుడు ఉన్నాయి.

హోర్ముజ్ జలసంధి కీలకం

హోర్ముజ్ జలసంధి ద్వారా జరిగే రవాణాకు అంతరాయం ఏర్పడితే గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలకు పట్టపగ్గాలుండబోవని విశ్లేషకులు అంటున్నారు. ఒమన్, ఇరాన్ మధ్య ఈ జలసంధి ఉన్నది. ప్రపంచ ముడి చమురు సరఫరాలో సుమారు 20 శాతం ఈ మార్గం గుండానే జరుగుతున్నది. ఇప్పటికే ఇజ్రాయెల్‌తో సంబంధాలున్న ఓ వాణిజ్య నౌకను ఈ జలసంధిలో ఇరాన్ అడ్డుకున్నది. ఇది ఇంతటితో ఆగకపోతే కష్టమే. భారత్‌కూ ముడి చమురు సరఫరా తగ్గిపోతుంది. ఒపెక్ కూటమి సభ్యదేశాలైన సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ, కువైట్ ,ఇరాక్‌ల నుంచి ఈ జలసంధి ద్వారానే పెద్ద ఎత్తున చమురు రవాణా జరుగుతుంది. భారత్ క్రూడాయిల్‌ను అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో సౌదీ కీలకమన్న సంగతి విదితమే.

# అబద్ధాలు.. మోసాలు.. గులకరాయితో డ్రామాలు

# జగన్‌రెడ్డీ.. ఎన్నాళ్లీ నాటకాలు?

**విజయనగరం, ఏప్రిల్ 15**

సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలు.. చేసేవన్నీ మోసాలేనని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. గత ఎన్నికల్లో కోడికత్తి కేసుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడని.. మళ్లీ ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నాడని విమర్శించారు. ఇలాంటి దగాకోరు వ్యవహారాలను ప్రజలు నమ్మరని అన్నారు. ప్రజాగళంలో భాగంగా సోమవారం విజయనగరం జిల్లా రాజాం, శ్రీకాకుళం జిల్లా పలాసల్లో జరిగిన భారీ బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ఒక్కో ప్రాంతాన్ని దోచుకునేందుకు జగన్‌రెడ్డి ఒక్కొక్కరికి అవకాశం ఇచ్చాడని.. ఉత్తరాంధ్రను విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి దత్తత ఇచ్చారని ధ్వజమెత్తారు. విశాఖను చెరబట్టారని.. భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేసి 46 వేల కోట్లకు పైగా దోచుకున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలో వారి పెత్తనం ఏమిటని నిలదీశారు. 'విశాఖను ఆర్థిక రాజధాని చేయాలన్న సంకల్పంతో నేను ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టా. జగన్ వచ్చాక విశాఖను ఆర్థిక రాజధాని కాకుండా.. గంజాయి, డ్రగ్స్ రాజధానిగా తయారు చేశారు. దీనివల్ల ఎన్నో కుటుంబాలు, ఎంతో మంది జీవితాలు దుర్భరంగా మారాయి' అని వాపోయారు. 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ పీఆర్‌సీ ఇవ్వలేదని.. తాను వస్తే వారి బకాయిలన్నీ ఇచ్చేస్తానని చెప్పారు. ఇంకా ఏమన్నారంటే..

ఎన్నిసార్లు మోసం చేస్తావ్?

మొన్నటివరకు కోడికత్తి డ్రామా. బాబాయిని గొడ్డలితో లేపేయించి.. ఆ నేరం నాపై మోపాలని చూశారు. ఇప్పుడేమో గులకరాయి డ్రామా.. ఎన్నాళ్లిలా నాటకాలాడతావ్! ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తావ్.. నీ డ్రామాలను, మోసాలను నమ్మే స్థితిలో వారు లేరు.. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. నిన్ను ఇంటికి పంపుదామా అని ఎదురుచూస్తున్నారు. నీ ప్రభుత్వంలో నీకే భద్రత లేదు. నువ్వు ముఖ్యమంత్రివి. కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకూ నీ కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. నీ చుట్టూ భద్రతా వలయం ఉంది. అయినా నీపై గులకరాయి పడింది. సీఎం రోడ్‌షోలో కరెంటు పోవడం హాస్యాస్పదంగా ఉంది. నేనొచ్చి కరెంటు ఆపేశానా? నా గవర్నమెంటు ఉందా? ప్రభుత్వం నీదా.. నాదా..? గులకరాయి తగిలిన తర్వాత బస్సులోకి వెళ్లకుండా బస్సు మీదే డ్రామాలేంటి? నీ కాన్వాయ్‌లో అంబులెన్స్ ఉండగా బస్సులో అందరూ చూస్తుండగా చికిత్స చేయించుకోవడమేంటి? చికిత్స అనంతరం హాస్పిటల్‌లో వైద్యసిబ్బందితో ఫొటో పోజులేంటి? రాయి పడింది.. ఐదు నిమిషాల్లోనే బస్సు ముందు ప్లకార్డులు. ఈ డ్రామామాస్టారు డ్రామాలైపోయాయి. ఇదంతా సింపతీ కోసం నువ్వాడుతున్న నాటకమని ప్రజలు గుర్తించారు.

ఊడిగం చేస్తారా.. స్వేచ్ఛ కావాలా?

అధికారంలోకి వచ్చిన వెంటనే 25 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తాం. వలంటీర్లకు జీతం రూ.10 వేలకు పెంచుతాం. వైసీపీకి ఊడిగం చేస్తారో.. మేం కల్పించే స్వేచ్ఛ కావాలో మీరే నిర్ణయించుకోండి. సామాజిక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతా. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే.. మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన పెరిగిన మొత్తాన్ని జూన్‌లో అందిస్తా. విభిన్న ప్రతిభావంతులకు రూ.6 వేలు చేస్తాం. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఇంటి పట్టాలకు సంబంధించి స్థలం ఉంటే వారికి ప్రభుత్వం నుంచి సాయం అందించి, ఇంటి నిర్మాణానికి సహకరిస్తాం. మా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు సెంట్ల స్థలాన్ని నిరుపేదలకు అందిస్తాం. ఇళ్లు కట్టుకునేందుకూ ఆర్థిక సాయం చేస్తాం. మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. తొలి సంతకం దానిపైనే.

30 బీసీ పథకాలు రద్దు..

సామాజిక న్యాయం అంటూ జగన్ ఉదరగొడుతున్నాడు. సీఎం అయ్యాక బీసీలకు టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 30 పథకాలకు పైగా రద్దు చేశాడు. ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, మిగతా ప్రాంతాలతో సమానంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భోగాపురం ఎయిర్‌పోర్టును సంకల్పించాం. దీని నిర్మాణ బాధ్యతను కూడా రాజాంలో పుట్టి, పెరిగిన గ్రంధి మల్లికార్జునరావు(జీఎంఆర్)కే అప్పగించాం.అధికారంలోకి రాగానే జగన్ ఎయిర్‌పోర్టుపై రివర్స్‌లో ఆలోచన చేసి కాలయాపన చేశాడు. అప్పటి నుంచే పనులు కొనసాగించి ఉంటే ఇప్పటికే విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేది. .

దొంగలు పడ్డారు.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

రాష్ట్రంలో దొంగలు పడ్డారు.. సమష్టిగా కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఓ పెద్ద సైకో.. అంతటా చిన్న సైకోలను తయారు చేశాడు. ఐదేళ్లు కష్టపడి నిర్మించిన రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసింది.. జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు, టీడీపీ సైన్యం దానిని తరిమేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎన్డీయే ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్‌నాయుడు, పలాస ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌతు శిరీష పోటీచేస్తున్నారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ దివంగత నేత ఎర్రన్నాయుడు లేని లోటు రామ్మోహన్ తీర్చుతున్నాడు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు శిరీష. పవన్ కల్యాణ్ సూపర్‌స్టార్. ఆయన్ను వైసీపీ తీవ్రంగా అవమానించింది. ఆ పార్టీని గద్దెదింపే వరకు పోరాటం ఆపననే పట్టుదలతో ఉన్నారు.

# గ్యారెంటీలతో బురిడీ

**గద్వాల, ఏప్రిల్ 15:** కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణను ఆగం చేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు 'వద్దురో కాంగ్రెస్ సర్కారు' అంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం గద్వాలలోని పాత బస్టాండ్‌లో తాగునీటి సమస్య తీర్చాలని, కర్ణాటక నుంచి ఐదు టీఎంసీల నీటిని విడుదల చేసి ప్రజల దాహార్తి తీర్చాలన్న డిమాండ్‌తో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జలదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోపాటు హరీశ్‌రావు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే బండ్లకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

%అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హరీశ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి గ్యారెంటీల పేరుతో బురిడీ కొట్టించి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక గ్యారెంటీలను విస్మరించిందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, తద్వారా కర్రుకాల్చి వాతపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు తాగు, సాగునీటికి ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి అక్కడి ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయించాలన్న ధ్యాస రేవంత్ సర్కారుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేయించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. నారాయణపూర్ డ్యాం నుంచి 5 టీఎంసీలు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

# పర్ణశాలలో ధ్వజారోహణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా పర్ణశాలలో స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్ట, మూర్తి కుంభ ఆవాహన, ధ్వజారోహణం, గరుడ ప్రసాద వితరణ, మహా నివేదన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం స్వామి వారి తిరువీధి సేవ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన భక్తులు స్వరూప్, శ్రీదేవి దంపతులు 20 వేల రూపాయల విలువ గల, స్వామివారి తిరువీధి సేవలకు ఉపయోగించే రెండు ఛత్రాలను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శేషం, కిరణ్ కుమార్ ఆచార్యులు, పొడిచేటి రామభద్ర ఆచార్యులు, సీతారామ అనుజచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ ఆచార్, ఎం నరసింహ చార్యులు, ఆలయ సిబ్బంది రాము శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా లొక్కుంట్ల ప్రవీణ్ నియామకం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఇన్చార్జిలను నియమిస్తూ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్ ను నియమించడం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న అనంతరం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇంచార్జ్ లొక్కుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఓబిసి సెల్ ఇన్చార్జిగా నాకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి ఓబీసీ సెల్ తరపున పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో బీసీల పాత్ర ఎక్కువగా ఉంటుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీసీలందరి మద్దతుతో ఐదు లక్షల మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తామని తెలిపారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని సీడీపీఓ కు వినతి

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 15(చెన్నూర్)



చెన్నూర్ నియోజకవర్గం లోని అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణంలో సీడీపీఓ కు వినతిపత్రం ఇచ్చారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారి చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. 60 సంవత్సరాలు దాటినా వారికీ వీడిఎస్ సౌకర్యం కలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నగేష్,అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ప్రవీణ్, పద్మావతి,శారదా, మణిమాల,విజయలక్ష్మి,భారతి, లలిత, తదితరులు పాలుగోన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మన సాక్షి గొంతుక /ఇబ్రహీంపట్నం

1986-87 బ్యాచ్ ఎస్ఎస్సి. 37 సంవత్సరాల తర్వాత ఇది మొదటిసారిగా కలిసినాము అందులో ఉపాధ్యాయులు ఉన్నవారు అందరూ వచ్చినారు అందులో 93 సంవత్సరాల మా గురువు మల్లప్ప ఘనంగా సన్మాన సన్మానించడం జరిగింది మిగతా ఉపాధ్యాయులు కూడా సన్మానం చేయడం జరిగింది. శ్లోక కన్వెన్షన్ హాల్లో జరిగింది మాతో కలిసి చదివిన విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది. ఆ యొక్క ఎస్ఎస్సి బ్యాచ్ లో పండల లక్ష్మీపతి గౌడ్ కొత్త అశోక్ గౌడ్. నారాయణ శ్రీనివాసరావు డి చంద్రశేఖర్. లక్ష్మీనారాయణ. జయరాజు. అశోక్ డి ప్రభు. రాంభూపాల్ రెడ్డి ఉమారాణి. భారతి. వసుమతి సరూప రాణి విజయలక్ష్మి పూర్వ విద్యార్థులు. అందరూ పాల్గొనడం జరిగింది.

## లాబర్తీ అభియాన్ - ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ ఆదేశాల మేరకు లాబర్తీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని యశ్వంతాపురం,ఎర్రకుంట తండా గ్రామాలలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కేంద్రంలో మరోమారు మోడీ ప్రధాని కావాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యశ్వంతపురం గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్,పెద్దపహాడ్-ఎర్రకుంట తండా బూత్ అధ్యక్షులు మాలోత్ రాజు,మోహన్,రాజేష్,వర్ధన్,భాస్కర్,నరేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## 71 వ శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా 6 వ రోజు అన్నదాన వితరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని 27 వార్డులోని పాత బీట్ బజార్ శ్రీ రామనవమి పందిరి వద్ద 71 వ శ్రీ రామ నవమి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆరవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ప్రారంభించగా దాదాపు 650 మందికి అన్న ప్రసాద(అన్నదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సోమ హనుమంతరావు,ఐత శ్రీకాంత్,బచ్చు అశోక్,నందు బజాజ్,బుస్సా పాండు,గోవిందు లోహియా,కందుకూరు శ్రీనివాస్, హరిప్రసాద్,లోహియా సత్తు,శివరామకృష్ణ,ఎర్రం ప్రసాద్,కాసం సురేష్,మారం ప్రవీణ్ మరియు గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవరాజుల బాలశివుడు పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణానికి చెందిన దేవరాజుల వెంకన్న కుమారుడు దేవరాజుల బాలశివుడు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని వర్ధన్ ఆశ్రమంలో చిన్నపిల్లలకు నిరాశ్రయులకు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న దేవరాజుల బాలశివుడు కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడున్న యువత పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులకు ఆకలి తీర్చి జరుపుకోవడం చాలా సంతోషమని ప్రతి ఒక్కరూ భారతదేశంలో ఆకలిచావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో దేవరాజులు, వెంకటేష్,సోను,బాలు,శివుడు, అమ్మ ఫౌండేషన్ టీం బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా ఆశీర్వదించిన మంత్రి , ఎమ్మెల్యేలు



మన సాక్షి గొంతుక పెద్దపెల్లి :

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబు ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు , మక్కన్ సింగ్ , వివేక్ వెంకటస్వామి , అద్మరి లక్ష్మణ్ కుమార్ , ప్రేమ సాగర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే మంచి స్థాయిలో నిలబెడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఉద్యమకారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక


# మార్మోగిన హనుమాన్ నామసంకీర్తన.... హనుమాన్ భక్తులకు భిక్ష....





**మన సాక్షి గొంతుక /రఘునాథపల్లి.**
మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా రఘునాథ పెల్లి గ్రామానికి చెందిన యువకులు కోల్పుల నాగరాజు, కిషోర్ లు హనుమాన్ దీక్ష చేస్తున్న భక్తులకు భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ... హనుమాన్ చాలీసా పాటిస్తే దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని అన్నారు. ఆంజనేయ స్వామి దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ప్రతినిత్యం ఆలయంలో పూజలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. ఎంపీటీసీ సభ్యులు పేర్ని ఉషా రవి కురుమ. సీనియర్ జర్నలిస్టులు చింతకింది కృష్ణమూర్తి కొలుపుల రవి. హనుమాన్ మాలదారులు సందీప్, అనిల్, సతీష్, రాజు, మహేందర్, మరాఠి శ్రీశైలం, సూర్యాతేజ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**మన సాక్షి గొంతుక /భువనగిరి ఏప్రిల్ 15 వలిగొండ**




వలిగొండ మండల కేంద్రంలో వలి భాష హజామ్ కుటుంబ సౌజన్యతో చలివేంద్రకేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘం స్థాయిని యాదగిరి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఎండల నేపథ్యంలో ప్రయాణికుల బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు యాదగిరి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బత్తిని బిక్షపతి గౌడ్ గంజి మహేష్ గంజి తిరుమలేష్ మచ్చ గిరి ఫరీద్ గౌస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ.. జాగ్రత్తలపై అవగాహన



**మన సాక్షి గొంతుక /వేమనపల్లి**
వేసవికాలం నేపథ్యంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతతో.. గ్రామాలలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా, సోమవారం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ సుబ్బారాయుడు.., వైద్య అధికారి డాక్టర్ రాజేష్, సిబ్బందిలకు అవగాహన కల్పించారు. వేమనపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, గ్రామాలలో ఎప్పటికప్పుడు వడ దెబ్బ పైన ప్రజలను చైతన్య పరచాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఎండాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెల్లటి దుస్తులు ధరించాలి అత్యవసర సమయంలో బయటకు వెళ్ళాల్సి వస్తె గొడుగులు పట్టుకొని వెళ్ళాలి. అలాగే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) నిమ్మరసం, మజ్జిగ లాంటి పండ్ల రసాలు తీసుకోవాలి. వీటితో పాటు నీరు ఎక్కువ త్రాగాలని, ఆల్కహాల్, టీ,కాఫీ శీతల పానీయాలు, తీసుకోవద్దని ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**మన సాక్షి గొంతుక // భీమాదేవరపల్లి**
రెడ్ క్రాస్ హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరాపెల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ లో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ : పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి : బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య




శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరము ఊసగోయిన ప్రకాష్ అధ్వర్యంలో నిర్వహించారు . ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు : డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, ఉప సర్పంచ్: మ్యకల వెంకన్న, రెడ్ క్రాస్ సిబ్బంది : గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, రజాకర్, జక్కోజు నరసింహ చారి, పోశాలు, నాయకులు:పొన్నాల మురళీ, నేతుల మోహన్, గజ్జెల రమేష్, గొల్లిపెల్లి రవీందర్, పోగుల శ్రీకాంత్, చిటుకురి అనిల్, సిదిమల్ల వెంకటేష్, కొక్కొండ సమ్మయ్య, బొల్లి సుమన్, రంగు మనిదీప్ గౌడ్, అంబాల రాజ్ కుమార్, బొల్లంపెల్లి రాజ్ కుమార్, పోల్నేని రాజయ్య, పామెర నారాయణరావు, గూళ్ళ పూర్ణ చందర్, కొమ్ముల రవీందర్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 134 మందికి షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ విద్య కార్యదర్శి ని కలిసిన తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బృందం





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**
ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి శృతి ఓజ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 బృందం సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. గత జనవరి మాసంలో కొత్తగూడెంలో ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున బోర్డు సెక్రటరీ శృతి ఓజా కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఆమె స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూల్యాంకన కేంద్రం ఏర్పాటుకు అనుమతించి విజయవంతంగా పరీక్ష మూల్యాంకనం నిర్వహించడంలో సహకరించిన శ్రీమతి శృతి ఓజా ను, ఇంటర్మీడియట్ బోర్డ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి శ్రీమతి జయప్రదను సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి త్వరితగతిన రెమ్యూనరేషన్ చెల్లించాలని, అధ్యాపకులకు, అధికారులకు, సిబ్బందికి సాధారణ బదిలీలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు %ఎ%. శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందికొండ వెంకన్న ,తోర్తి జాన్, జిల్లా నాయకులు వచ్చే%ూ%. శ్రీనివాస్ నందికొండ సత్యేంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, గోవర్ధన్, సంగీత, విశాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# లొక్కుంట్ల ప్రవీణ్ ను ఓబీసీ సెల్ ఇన్చార్జిగా నియమించడం హర్షించదగ్గ విషయం

### ఓ బి సి సెల్ జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్ యాదవ్

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా లొక్కుంట్ల ప్రవీణ్ ను నియమించడం హర్షించదగ్గ విషయమని ఓ బి సి సెల్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకురి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి పార్లమెంటుకు ఓబీసీ సెల్ నుంచి ఇన్చార్జిలను నియమిస్తూ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నుతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ ను నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి ఓబీసీ సెల్ తరుపున పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి. పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో బీసీల పాత్ర ఎక్కువగా ఉంటుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీసీల అందరు మద్దతు తెలిపి ఐదు లక్షల మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తామని తెలిపారు.

# నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వాలని వినతి

### ప్లాట్ కు అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట ఏరియా నందు సర్వే నెంబర్ 86 లో గల 20 వ ప్లాటు(216 గజాలు) రుద్రాంగి శ్రీశైలం పేరిట ఉండగా మున్సిపల్ అధికారులు వేరే వారిపై అనుమతులు ఇవ్వడం జరిగిందని దీనిపై సదరు ప్లాట్ యజమాని రుద్రాంగి శ్రీశైలం సోమవారం జనగామ ఆర్డీవో కార్యాలయంలో అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకొని ఆ అనుమతి రద్దు చేయాలని,లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరంతరం నిరాహార దీక్ష చేయుట కొరకు అనుమతి ఇవ్వాలని ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఇట్టి ప్లాటు కు సంబంధించినది కోర్టులో కేసు నడుస్తున్న విషయం తెలిసి కూడా కబ్జా చేయుటకు చూస్తున్నా వారికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఇళ్ళు కట్టుకొనుటకు పర్మిషన్ ఇచ్చారు అని,అదేవిధంగా ఇట్టి అక్రమాలపై జనగామ ఆదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్,జనగామ ఆర్డీవో లకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై తక్షణమే అధికారులు న్యాయ అన్యాయలు తెలుసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.



# నవమి వేడుకలకు తిరుమల రెడీ

## అన్ని ఏర్పాట్లు చేసిన టీటీడీ

శ్రీరామనవమిని పురస్క రించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 17వ తేదీన ఆస్థానాన్ని నిర్వహించ నున్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతారామ లక్ష్మణ సమేత హనుమం తులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 8గంటల వరకు హనుమంత వాహనసేవ జరుగుతుంది. ఈ సంద ర్భంగా శ్రీరాములవారు హనుమంత వాహనంపై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతారు. భక్తులను కటాక్షిస్తారు. అనంతరం రాత్రి 9 నుంచి 10 గంటల వరకు శ్రీవారి ఆలయం బంగారు వాకిలి వద్ద శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహిస్తారు. ఈ కారణంగా శ్రీరామ నవమి రోజున సహస్రదీ పాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఇక 18వ తేదీన రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య బంగారు వాకిలి వద్ద శ్రీవారి ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభి షేక మహోత్సవ కార్యక్ర మాన్ని కన్నులపండువగా నిర్వహించనున్నారు.

- 17న ఆస్థానం
- అదే రోజు ఉదయం సీతారాముల తిరుమంజన సేవ
- రాత్రికి హనుమంత వాహన సేవ
- 18న శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం
- తిరుమలకు వేసవి సెలవుల ఎఫెక్ట్
- పోటెత్తుతున్న భక్త జనం
- శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం
- దివ్య దర్శనానికి 7 గంటలు నిరీక్షణ

### శ్రీవారి దర్శనానికి 30 గంటలు సమయం

విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో తిరుమల శ్రీవారి దర్శనానికి భారీగా భక్తుల రద్దీ పెరిగింది. విశేషసంఖ్యలో వస్తున్న భక్తులు దివ్య దర్శన టోకెన్ల కోసం పడిగాపు లుకాస్తున్నారు. తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని అపార్ట్ మెంట్లు నిండిపో యాయి. నారాయణగిరి ఉద్యానవనంలోని అన్నిషెడ్లు భక్తులతో నిండి క్యూలైన్ ఏటీజీ హెచ్ అతిథి గృహం వరకు వ్యాపించి ఉంది. మరో రెండు వారాలు ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సర్వదర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులకు దాదాపు 30గం టల సమయం పడుతోంది. క్యూలైన్‌లో వేచియున్న భక్తులకు టీటీడీ అన్నప్రసా దం, పాలు, మజ్జిగ అందిస్తున్నారు. శ్రీవారి మెట్ల మార్గంలో రోజుకు ఇచ్చే 5 వేల టోకెన్స్ అయిపోవడంతో భక్తులకు నిరీక్షణ తప్పలేదు. టైమ్‌స్లాట్, కాలినడక వచ్చే దివ్య దర్శనం భక్తులకు సుమారు 7 గంటల సమయం పడుతుండగా.. ₹300 ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తులకు సుమారు 5 గంటల సమయం పడుతోంది. ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి. ఈ పర్వదినాన్ని వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికా రులు చర్యలు చేపట్టారు. రోజువారీ కంటే భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నందున.. వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలను తీసుకున్నారు.



# సీతమ్మకు చిరు కానుక

## సిరిసిల్ల నుంచి పట్టుచీర

- కల్యాణోత్సవానికి రెడీగా చేనేత చీర
- 2 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి వాడకం
- నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ అద్భుత సృష్టి

భద్రాద్రి సీతారాముల కల్యాణానికి సిరిసిల్లకు చెందిన నేత కళాకా రుడు వెల్ది హరిప్రసాద్ పట్టు చీరను సిద్ధం చేశారు. సీతారాముల కల్యాణానికి సీతమ్మ కల్యాణం చీర ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఇస్తున్న వెల్ది హరిప్రసాద్.. ఈసారి మరో అద్భుతమైన చీరను చేనేత మగ్గంపై సీత రాముల కల్యాణం వచ్చే విధంగా రూపొందిం చారు. అలాగే అంచులు (బార్డర్లు) భద్రాద్రి దేవాలయంలో ఉన్నటువంటి సీతారాముల ప్రతిరూపాలు వచ్చేలా చీర మొత్తం శంఖు చక్ర నామాలు.. చీరపై బార్డర్‌లో జై శ్రీరామ్ వచ్చేలా ఆరు రోజుల పాటు శ్రమించి చేనేత మగ్గంపై నేశాడు. ఈ చీర బరువు 800 గ్రాములు ఉంటుంది. ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి, పట్టు దారాలను పొందుపరిచాడు. చీర కొంగులో సీతారాముల కల్యాణం బొమ్మ నేయడం విశేషం. కాగా, దీన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు చూపించి, సీతారాముల కల్యాణానికి అందిస్తానని వెల్ది హరిప్రసాద్ వెల్లడించారు.

# 17న సెలవు ప్రకటించిన ప్రభుత్వం

- ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు బంద్
- అదే రోజు హైదరాబాద్ సిటీలో శోభాయాత్ర
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహణ
- ధూల్‌పేట హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభం
- యాత్ర పొడవునా భారీగా పోలీసుల మోహరింపు



శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ ఈనెల 17న ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ సెలవు ఉంటుంది. ఈ నేపథ్యంలో అదే రోజు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా విద్యాసంస్థలు కూడా పూర్తిగా బంద్ కానున్నాయి. కాగా, శ్రీరామ నవమి శోభాయాత్రను పురస్కరించుకుని హైదరాబాద్ సిటీలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. ఈ శోభాయాత్ర కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ధూల్ పేటలోని ఆకాశపురి హనుమాన్ దేవాలయం నుంచి భారీ ఊరేగింపును విజయవంతం చేసేందుకు స్వచ్ఛంద సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, రాజాసింగ్ చేపట్టిన ఈ యాత్ర సాగే మార్గాల్లో పోలీసులు ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. శోభాయాత్ర దారిపొడువునా భారీగా పోలీసులు మోహరించనున్నారు. అలాగే ఆ రోజు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నట్లు తెలుస్తోంది.

# ఇరాన్- ఇజ్రాయెల్ సంక్షోభం!

## ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య సంక్షోభం నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.విదేశాల్లోని భారతీయుల రక్షణ తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మూడోసారిఅధికారంలోకి వస్తే ఉద్రిక్తతలు చెలరేగుతున్న ప్రాంతాల్లో ఉన్న భారత పౌరుల జీవితాలకు భద్రతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. కాగా, సిరియాలోని ఎంబసీ కార్యాలయంపై వైమానిక దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ 300కి పైగా క్షిపణులు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో మోదీ మాట్లాడుతూ.. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య తరచూ అనిశ్చిత పరిస్థితులు నెలకొంటు న్నాయి. అనేక ప్రాంతాల్లో యుద్ధం లాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తంగా ఉంది. ప్రపంచ దేశాల్లో శాంతి లేదు. ఇటు వంటి సమయంలో దేశ పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. విదేశాల్లో ఉంటున్న మన ప్రజల భద్రతే మా ప్రభుత్వం లక్ష్యం. యుద్ధ భయం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఈ సమయంలో పూర్తి మెజారిటీతో బలమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం అనేది ప్రజల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దేశాన్ని ఆర్థికంగా మరింత దృఢంగా మార్చే ప్రభుత్వం అవసరం. ప్రపంచ సవాళ్ల ను ఎదుర్కొంటూ'విక్షిత్ భారత్' దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది" అని మోదీ చెప్పుకొచ్చారు.



- భారతీయుల రక్షణ మొదటి ప్రాధాన్యం
- పూర్తి మెజారిటీ ఉన్న ప్రభుత్వం ఉంటే సాధ్యం
- భారతీయులను తరలించేం దుకు కేంద్రం చర్యలు

### స్వదేశానికి తరలించేందుకు చర్యలు

ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులను స్వదేశానికి తరలిం చేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. గతేడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాడులు జ రిగిన సమయంలో కూడా భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ లోనిభారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి ఆపరేషన్ అజయ్ చేపట్టింది. తద్వారా 1,309 మంది భారత పౌరులు, 14 మంది ఓసీఐ కార్డుదారులు, 20 మంది నేపాలీలను తరలించడం జరిగింది. అలాగే.. ర ష్యా, ఉక్రెయిన్ మధ్య వార్ సమయంలో మోదీ ప్ర భుత్వం ఆపరేషన్ గంగా ద్వారా 25వేల మంది భారతీ యులను స్వదేశానికి తీసుకువచ్చింది.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలోకి పలు పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో చేరారు. ఇద్దరు జెడ్పీటీసీ లతోపాటు బారాస, బీఎస్పీ పార్టీల నుండి పలువురు హస్తం పార్టీలో చేరగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పార్లమెంటు ఎన్నికల సనహక సమావేశంలో ఎమ్మెల్యే విజయర మణారావు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ గూటికి చేరారు. పెద్దపల్లి జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి సహకార సంఘం చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి, పెద్దపల్లి పురపాలక కౌన్సిలర్లు దేవానంది రమాదేవి, అష్రఫ్ లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు గుడ్ బై చెప్పి తమ పార్టీలో చేరారన్నారు.



# రష్మిక 2.0



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఒక వైపు వరుసగా సినిమాలు చేస్తూనే మరొక వైపు సోషల్ మీడియాలోనూ తనదైన శైలిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. ఈ బ్యూటీ కి ఫ్యాన్ ఫాలోవర్స్ ఏ స్థాయిలో ఉందొ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎలాంటి ఫోటో పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లోనే ఇంటర్నెట్ ప్రపంచంలో వైరల్ అవుతూ ఉంటాయి. ఇక ఆమె నటించిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి అంటే తప్పకుండా ఇంపాక్ట్ అయితే బాక్స్ ఆఫీస్ మీద ఉంటుంది అని చెప్పవచ్చు. అంతలా ఆమె తన క్రేజ్ పెంచుకుంటుంది. గత ఏడాది వచ్చిన యానిమల్ సినిమా అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఎందుకంటే అమ్మడు గతంలో ఎప్పుడూ లేనంత గ్లామర్ తో అందులో కనిపించింది. లిప్ లాక్ సన్ని వేశాల్లో కూడా ఘాటుగా నటించిన అమ్మడు ఓవర్గం కుర్రాళ్ళ మనసులను ఇట్టే దోచేసుకుంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ఫోటోలు ఏ తరహాలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రీసెంట్ గా రష్మిక లైఫ్ స్టైల్ ఏషియా మ్యాగజైన్ కు ఇచ్చిన ఫోటో షూట్ లో బ్లాక్ స్టైలిష్ డ్రెస్సులో కనిపించిన విధానం కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆ ఫోటోలో ఆమె స్టైలిష్ స్టిల్ తో తన హావభావాలతోనే హైలెట్ గా నిలిచింది. అలాగే కాస్త ఎద అందాలతో కూడా హీట్ పెంచేసింది. ఇక ఈ ఫోటో నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. అలాగే ఇటీవల కాలంలో రష్మిక గ్యాప్ లేకుండా సోషల్ మీడియాలో వరుసగా ఫోటోలు పోస్ట్ చేస్తూనే ఉంది.

# 74కిలోల మల్లెచెండు



వీర సింహారెడ్డి చిత్ర హీరోయిన్ హనీ రోజ్ యువతలో క్రేజీ బ్యూటీగా మారుతోంది. హనీ రోజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో ఫోజులు షేర్ చేసింది. వీర సింహారెడ్డి చిత్ర హీరోయిన్ హనీ రోజ్ యువతలో క్రేజీ బ్యూటీగా మారుతోంది. గోపీచంద్ మలినేని తెరకెక్కించిన ఈ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీ మంచి విజయం సాధించింది. బాలయ్య కెరీర్ లో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది ఈ చిత్రం. బాలయ్య మరోసారి పవర్ ఫుల్ గా డ్యూయెల్ రోల్ లో మెరిశారు. ఈ చిత్రంలో బాలయ్యకి జోడిగా శృతి హాసన్, హనీ రోజ్ నటించారు. కానీ హనీ రోజ్ కి మాత్రమే మంచి గుర్తింపు దక్కింది. ఈ చిత్రంలో హనీ రోజ్ ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించింది. బాలయ్య మరదలిగా.. తల్లిగా నటనతో మెప్పించింది. ఆమె హాట్ ఫిజిక్ కుర్రాళ్లని కుదురుగా ఉండనీయడం లేదు. రెండు షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించడం తో పాటు గ్లామర్ పరంగా కూడా తిరుగులేకపోవడంతో అభిమానులు ఆమెకి ఫిదా అవుతున్నారు. హనీ రోజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో ఫోజులు షేర్ చేసింది. తాజాగా ఆమె వైట్ శారీలో ఎంతో అందంగా ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. అందంగా ఉన్న జడ అల్లికతో కూడా మెస్మరైజ్ చేస్తోంది. హనీ రోజ్ ఫోజులపై హార్ట్ సింబల్స్ తో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. హనీ రోజ్ ట్రెడిషనల్ డ్రెస్సుల్లో మెరిసినా, మోడ్రన్ డ్రెస్సుల్లో మెరిసినా ఎంతో అందంగా ఉంటుంది. హనీ రోజ్ షేర్ చేసిన లేటెస్ట్ ఫోటో ఆమె బెస్ట్ లుక్ అంటూ మరికొందరు కామెంట్స్ పెడుతున్నారు.

**బాక్**లో గ్లామర్

# తారల చిందులు




కోలీవుడ్ బ్లాక్ బస్టర్ హిట్ హారర్ కామెడీ ఫ్రాంచైజీ అరణ్మనై నాలుగో పార్ట్ విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. వేసవి కానుకగా ఈ నెల 26వ తేదీన రిలీజ్ కానున్న ఈ చిత్రాన్ని నటి ఖుష్బూ భర్త, డైరెక్టర్ సుందర్ సి తెరకెక్కిస్తున్నారు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగా కూడా ఆయన నటిస్తున్న ఈ సినిమాకు తెలుగులో బాక్ అని టైటిల్ ఫిక్స్ చేశారు. సౌత్ హీరోయిన్లు తమన్నా, రాశీ ఖన్నా లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం మేకర్స్.. తెలుగులో ప్రమోషన్స్ మొదలుపెట్టారు. సుందర్ సి, తమన్నా, రాశీ ఖన్నా, వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్ పోస్టర్లను విడుదల చేశారు. నలుగురి ఫస్ట్ లుక్ పోస్టర్లు.. సినిమాపై ఆసక్తి పెంచుతున్నాయి. శివానిగా తమన్నా, శివశంకర్ గా సుందర్ సినిమాలో కనిపించబోతున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా మేకర్స్.. పంచుకో సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇట్స్ పంచుకో డే అంటూ షేర్ చేశారు. ఏప్రిల్ 26వ తేదీన మళ్లీ కలుద్దామని ట్వీట్ చేశారు. సాంగ్ లో హీరోయిన్లలిద్దరూ ట్రెండీ డ్రెస్సులు ధరించి ఓ రేంజ్ లో డ్యాన్స్ చేశారు. హిప్ హాప్ తమిజా అందించిన మ్యూజిక్ కు హుక్ స్టెప్పులతో తమన్నా, రాశి అలరించారు. నడుమును ఒక ఊపు ఊపి అదరగొట్టారు. సాంగ్ మధ్యలో కొన్ని సీన్స్ కూడా చూపించారు మేకర్స్. అయ్యో అయ్యో అయ్యయ్యో అంటూ సాగుతున్న ఈ పాటను తమన్నా, రాశీ ఖన్నా గ్లామర్ మరింత అందంగా మార్చింది. సాహితి ఫన్నీ లిరిక్స్ రాయగా, రాఘవి తన హస్కీ వాయిస్ తో అలరించారు. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ మారగా.. తమన్నా, రాశి గ్లామర్ డోస్ అదిరిపోయిందని చెబుతున్నారు నెటిజన్లు. వన్ ఆఫ్ ది బెస్ట్ సాంగ్ గా మారబోతుందని అంటున్నారు.

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటివద్ద కాల్పుల కలకలంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కాల్పులు జరిపింది మేమే అంటూ గ్యాంగ్ స్టర్ అన్మోల్ బిష్ణోయ్ ప్రకటించాడు. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. సల్మాన్ ఇది కేవలం ట్రైలర్ మాత్రమే. మాబలమేంటో నీకు అర్థమై ఉంటుంది. మా సహనాన్ని పరీక్షించొద్దు. ఈసారి తుపాకీ పేలుడు ఇంటిబయట ఆగదు అంటూ హెచ్చరిక జారీ చేసాడు. అన్మోల్ భారత్ లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. ప్రస్తుతం అతడు యుఎస్‌లో దాక్కున్నాడు. సల్మాన్ కి గత కొంతకాలంగా బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు ఎదుర్కుంటోన్నాడు. లేఖల రూపంలో.. ఈమెయిల్స్ రూపంలో చంపేస్తామంటూ చాలాసార్లు బెదిరించారు. ఈ క్రమంలో ముంబై పోలీసులు సల్మాన్ కి భద్రత మరింత పటిష్టం చేసారు. తాజా ఘటనతో మరోసారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ సెక్యురిటీ కాకుండా సల్మాన్ వ్యక్తిగత సిబ్బందిని కూడా నియమించుకున్నారు. ఆయన వెంట ఎప్పుడు బాడీ గార్డులుంటారు.



# ఈసారి బుల్లెట్ ఇంటిలోకే

• సల్మాన్‌కు గ్యాంగ్ స్టర్ వార్నింగ్